ChimataMusic.com

# మామయ్య వస్తాడంటా.. మనసిచ్చి పోతాడంటా!!

**చిత్రం: రామచిలక (1978)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

లలిలాలిలాలో.. ఓ.. ఓ..

లలిలాలిలాలో.. ఓ.. ఓ..

లలిలాలిలాలో.. ఓ.. ఓ..

నా మామయ్య.. వస్తాడంటా!!

మామయ్య వస్తాడంటా.. మనసిచ్చి పోతాడంటా..

మామయ్య వస్తాడంటా.. మనసిచ్చి పోతాడంటా!!

మరదల్ని మెచ్చీ.. మరుమల్లె గుచ్చీ

ముద్దిచ్చి పోతాడంటా.. ఆ ముద్దర్లు పోయేదెట్టా??

నా బుగ్గలే ఎరుపెక్కెనే.. ముగ్గేసినా నునుసిగ్గులో

ఆ మొగ్గేసినా తొలిసిగ్గులో!!

పడుచోడు నవ్వాడంటు.. పగలంతా ఎన్నెల్లంటా

వలపల్లే వచ్చీ.. వరదల్లే ముంచీ

వాటేసుకుంటాడంటా.. ఆడ్ని పైటేసుకుంటానంటా!!

మామయ్య వస్తాడంటా.. మనసిచ్చి పోతాడంటా!!

**చరణం 1:**

కల్లోకి వచ్చీ.. కన్ను కొట్టాడే..

కన్నె గుండెల్లో.. చిచ్చు పెట్టాడే..

కల్లోకి వచ్చీ.. కన్ను కొట్టాడే..

కన్నె గుండెల్లో.. చిచ్చు పెట్టాడె..

గుండెల్లో వాడు ఎండల్లు కాసే.. కన్నుల్లో నేడు ఎన్నెల్లు కురిసే..

వన్నెల్లు తడిసే.. మేనెల్ల మెరిసే!!

పరువాలె పందిళ్ళంట.. కవ్వించె కౌగిళ్ళంట..

మురిసింది ఒళ్ళు.. ఆ మూడుముళ్ళు.. ఎన్నాళ్ళకేస్తాడంటా??

ఇంకెన్నాళ్ళ కొస్తాడంటా??

మామయ్య వస్తాడంటా.. మనసిచ్చి పోతాడంటా!!

**చరణం 2:**

కళ్యాణవేళా.. సన్నాయి మోగ..

కన్నె అందాలే.. కట్నాలు కాగ..

కళ్యాణవేళా.. సన్నాయి మోగ..

కన్నె అందాలే.. కట్నాలు కాగ..

మనసిచ్చినోడు మనువాడగానే..

గోరింక నీడ, ఈ చిలకమ్మ పాడే..

చిలకమ్మ పాడే.. చిలకమ్మ పాడే!!

ఇంటల్లుడవుతాడంట.. ఇంక నా ఇల్లు వాడేనంట..

ఇంటల్లుడవుతాడంట.. ఇంక నా ఇల్లు వాడేనంట!!

**మదిలోని వాడు గదిలోకి వస్తే.. కన్నీరు రావాలంటా..**

**అదే పన్నీరైపోవాలంటా..**

**కన్నీరు రావాలంటా.. అదే పన్నీరైపోవాలంటా!!**